క్లుప్తంగా

ప్రచార రథాల ప్రారంభం



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న డా.బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌లకు మద్దతుగా రెండు ప్రచార రథాలను ఆ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్, సీనియర్ నేత డా. బత్తల వెంకటరమణ ప్రారంభించారు. శనివారం కుమ్మరవాండ్లపల్లిలోని తన స్వగృహంలో ఈ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. వీటి ద్వారా సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటామన్నారు. పేదలు మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకోవాలంటే ఫ్యానుగుర్తుకే ఓటేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.బత్తల ఆదినారాయణ, డాక్టర్ రాంప్రసాద్,బాబా, ముబాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం



యాదలంకపల్లిలో ప్రచారం చేస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేద్దామని ఆ పార్టీ సీనియర్‌నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం బుక్కపట్నం మండలం రామసాగరం, శీకాయకుంటపల్లి, యాదలంకపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సత్యవతి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు విజయారెడ్డి, మాజీ సర్పంచ్ గొనుగొండ్ల గంగనాయుడు, మారాల సొసైటీ అధ్యక్షుడు బాలం రమణారెడ్డి, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకట చౌదరి, గోనుగుంట్ల భాస్కర్, వడ్డే సత్తి, గంగాధర్, జయప్ప, మహేంద్ర, మల్లికార్జున, శీకాయకుంటపల్లికి చెందిన రాజు, కేశప్ప, రాము పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలి



దామాజిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

చెన్నేకొత్తపల్లి: సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలి. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని దామాజిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిచాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల నాయకులు నరసింహారెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, కిష్ట, ప్రసాద్, హనుమంతరెడ్డి, నారాయణ స్వామి, స్థానిక నాయకులు చంద్రశేఖరరెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ముత్యాలు, బషీర్, నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ షామీర్‌బాషా పాల్గొన్నారు.

చౌడమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం

తలుపుల: బట్రేపల్లిలో నిర్మిస్తున్న చౌడమ్మ ఆలయానికి వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్ రూ.లక్ష విరాళం అందజేశారు. ఈమేరకు శనివారం నగదును వారి స్వగృహంలో బత్తల ఆదినారాయణ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీలత

ఎన్పీకుంట: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం కదిరి డీఎస్పీ ఎం.శ్రీలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమస్యాత్మక గ్రామాలపై ఎస్‌ఐ శ్రీధర్‌తో ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. జిల్లా సరిహద్దు ప్రాంతం కావడంతో చేపట్టవలసిన భద్రతా చర్యలపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం వెలిచలమల, గొకనపల్లి, టీ.ఎస్.పల్లి, మరికొమ్మదిన్నెలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

వైఎస్సార్‌సీపీతోనే శాశ్వత అభివృద్ధి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి
- నిడిమామిడి పంచాయతీలో రోడ్‌షో

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిడిమామిడి పంచాయతీలోని సూరగానిపల్లి, బుగ్గపల్లి, రాచువారిపల్లి, దండువారిపల్లి, కత్తివారిపల్లి, గాజులపల్లి, నిడిమామిడి, కొత్త నిడిమామిడి, కొట్లపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీ రంగన్న, కోఆప్షన్ సభ్యులు మాబుసాహెబ్, మండల కన్వీనర్ నరసారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డితో కలిసి రోడ్ షో, ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఫ్యాన్ ప్రభంజనానికి సైకిల్ కొట్టుకు పోవడం ఖాయమన్నారు. ఎన్ని జెండాలు జత కట్టినా జగనన్న జెండాను తాకలేవన్నారు. ఏడాదిలోనే రోడ్లు, జాతీయ రహదారులు, 193 చెరువుల నిర్మాణ పనులు పూర్తి చేసుకోబోతున్నాయన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుమారు రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.



కొట్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



నిడిమామిడిలో రచ్చకట్టపై ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చా..

తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.1,750 కోట్లతో రోడ్లు వేశామని, రూ.864 కోట్లతో 193 చెరువులకు పరిపాలన అనుమతులు, డిజైన్లు, టెండర్లు పూర్తి చేసుకుందన్నారు. ఒక్క ఏడాదిలో గాజులపల్లి రిజర్వాయర్‌లో 0.5 టీఎంసీల కృష్ణాజలాలు నింపి తీరుతామన్నారు. గతంలో పని చేసిన ఎమ్మెల్యే తన కార్యకర్తలకు భిక్షం వేస్తూ ఏదో అభివృద్ధి చేస్తున్నానని ఊదరగొట్టారని, చేసింది ఏమీ లేకపోవడంతో చెప్పుకోలేక సతమతమవుతున్నారన్నారు. ఆయనకు ఉన్న కళాశాలల్లో తప్పుడు లెక్కలు చూపించి యువతను నాశనం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కుల్లాయిరెడ్డి, లతాబాలు, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, పరిశీలకులు మాధవరెడ్డి, ఫొటో సాయి, నాయకులు మాధవప్ప, గంగాద్రి, నంజిరెడ్డి, మహేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ఆనంద్ నాయక్, వెంకటరెడ్డి, కన్యాకుమారి, మురళీధర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పాల గోవిందు, రామచంద్రారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మరో అవకాశం ఇవ్వండి

గాండ్లపెంట: పేదల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్‌జగన్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి అన్నారు. తూపల్లి, మద్దివారిగొంది పంచాయతీల్లోని గ్రామాల్లో మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్ 'ఫ్యాన్'గుర్తు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఎంపీపీతాతం జగన్మోహన్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి నరసింహగౌడ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి బహవుద్దీన్, సర్పంచ్‌లు నాగభూషణరెడ్డి, ఆంజనేయులు, బుక్యా రవీంద్రనాయక్, రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు క్రిష్టారెడ్డి, గజ్జలరామక్రిష్టారెడ్డి, ఉత్తన్న, గజ్జల లోకేశ్వరరెడ్డి, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, ఉప సర్పంచ్‌లు సైదు, ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్‌లు హుస్సేన్ పీరా, గంగాద్రి, శ్రీరాములు, గంగాధర, మాజీ డైరెక్టర్ మేకల నరసింహులు, ఇక్బాల్, కొండయ్య, చవ్వా శ్రీనివాసరెడ్డి, రామాంజులరెడ్డి, ప్రభాకరరెడ్డి, మైను, ఖాజా, చలపతి, అమానుల్లా, పవన్‌కుమార్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



తూపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఇంటింటా వైఎస్సార్‌సీపీ ప్రచారం

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఖాశీం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాదిక్‌బాషా, పిచ్చిలి శంకర్, నాగమల్లు పాల్గొన్నారు.

మంచివారిని గెలిపిస్తేనే జనమంతా బాగుపడతాం



38వ వార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 265 కుటుంబాలు



40వ వార్డు ఇన్‌చార్జ్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 65 కుటుంబాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 38, 40 వార్డుల నుంచి 332 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం అర్బన్: మంచి చేసేవారిని గెలిపిస్తేనే జనమంతా బాగుపడతారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం పట్టణంలోని 38 వవార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో 265 కుటుంబాలు, 40వ వార్డు ఇన్‌చార్జ్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో 65 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వేలాది గుండెలు ఆగిపోకుండా కాపాడిందేది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు తాను పెట్టిన ఒక్క పథకమైనా ప్రజలకు ఉపయోగపడిందో చెప్పాలన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే టీడీపీ వాళ్లు మాత్రమే బాగుపడతారన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో 1.60 కోట్ల మందికి లబ్ధి చేకూర్చారన్నారు. నియోజకవర్గంలోనే 1.04 లక్షల ఇళ్లుంటే 97 వేల ఇళ్లకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు.

లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ

జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తన వల్ల మీకు మంచి జరిగింటేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక నాయకుడు జగన్ అని, అలా చెప్పాలంటే ఎంత ధైర్యం ఉండాలని, ప్రజలకు మేలు చేసింటేనే అంత ధైర్యంగా చెప్పగలరన్నారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పాలన గురించి ఇళ్ల వద్ద చర్చించుకుని ఎవరు అధికారంలో ఉంటే పేదల అభివృద్ధి జరుగుతుందో ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డిని గజమాలతో సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ షేక్ షంషాద్‌బేగం, పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉడుముల రాము, కత్తె పెద్దన్న, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, సాదిక్, వరలక్ష్మి, నాగేంద్రరెడ్డి, మూర్తి, పరంధామరెడ్డి పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ



మంటలు ఎలా ఆర్పాలో చేసి చూపుతున్న ఫైర్ సిబ్బంది

పుట్టపర్తి టౌన్: అవగాహన, జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి హేమంత్‌రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపులో భాగంగా శనివారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో సిబ్బంది మాక్ డ్రిల్ చేపట్టారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగితే ఎలా ఆర్పాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఓ నాగరాజునాయక్, ఎస్ఎండీ సాదిక్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'దుద్దుకుంట' పర్యటన

ఓడీచెరువు: మండలంలోని తంగేడుకుంట, అల్లాపల్లి, సున్నంపల్లి, తిప్పేపల్లి, ఓడీచెరువు, మామిళ్లకుంట్లపల్లి, డబురువారిపల్లి, కొండకమర్లలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు తెలిపారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశమవుతారన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మార్కెట్‌వీధికి చెందిన మైనారిటీ నాయకుడు బాబావలి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి బాబావలి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సేవాదృక్పథం అలవర్చుకోవాలి

ధర్మవరం అర్బన్: విద్యార్థులు సేవాదృక్పథం అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షమీవుల్లా, గోపాల్‌నాయక్, హైమావతి, కిరణ్‌కుమార్, భువనేశ్వరి, వెంకటలక్ష్మి, పుష్పావతి, తాహీర్, సరస్వతి, ఆనంద్, సౌజన్యలక్ష్మి, గంగా తదితరులు పాల్గొన్నారు.

నేడు ధనియానిచెరువులో ఎన్నికల ప్రచారం

ఎన్పీకుంట: ధనియానిచెరువు పంచాయితీలో ఆదివారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి శనివారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఉపాధి హామీ కూలీకి పాముకాటు

నల్లచెరువు: రాజమొల్లపల్లికి చెందిన ఉపాధి హామీ కూలీ శనివారం పాముకాటుకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఆంజనేయులు గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో పాముకాటు కాటువేసింది. తోటి కూలీలు గుర్తించి వెంటనే అతన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు.

తాగునీటి సమస్య తలెత్తనీయం

నల్లమాడ: నల్లమాడ పంచాయితీ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయితీ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి శనివారం తెలిపారు. వర్షాభావంతో తాగునీటి పథకాల్లో నీరు లభ్యంకాని చోట్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్యాంకర్లతో ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

పుట్టపర్తి అర్బన్: మోడల్‌స్కూల్‌లో ఆరవ తరగతిలో

సంక్షిప్త సమాచారం

చేరడానికి ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు జగరాజుపల్లి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష రాసే విద్యార్థులు అర గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

రెండు నామినేషన్లు దాఖలు

కదిరి అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శనివారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్సార్‌సీపీ తరఫున సయ్యద్ మహ్మద్ అఖిల్, బీఎస్పీ తరఫున రామచంద్ర తమ నామినేషన్లను ఆర్డీఓ వంశీకృష్ణకు అందజేశారు.

ధర్మవరం అర్బన్: ఆర్డీఓ కార్యాలయంలో శనివారం స్వతంత్ర అభ్యర్థిగా దాసరి కవిత నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డికి నామినేషన్ పత్రాలను అందించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పుట్టపర్తి టౌన్: ప్రశాంతి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ తన తండ్రి చిదంబరప్ప జ్ఞాపకార్థం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. సత్యసాయి భక్తురాలు సుందరవల్లి మాట్లాడుతూ సత్యసాయి స్ఫూర్తితో విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు ఫరీదా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమద్ వాహనంపై శ్రీవారు

తాడిమర్రి: స్థానిక లక్ష్మీ తారమ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు హనుమద్ వాహనంపై దర్శనమిచ్చారు. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవ విగ్రహాలను విగ్రహానికి వెండి, బంగారు ఆభరణాలు తొడిగి, పూలమాలలతో అలంకరించి అందంగా అలంకరించిన పల్లకీలో ఊరేగించారు. మహిళలు రంగు, రంగుల ముగ్గులు వేసి శ్రీవారికి స్వాగతం పలికారు.

శ్రీధరన్న విజయం తథ్యం

కొత్తచెరువు: పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విజయం తథ్యమని ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి తెలిపారు. కంచెట్టిపల్లి, తిరుమలదేవరపల్లి, మైలేపల్లి కొత్తదేవరపల్లి, పాతదేవరపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ భర్త రెడెప్పరెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవిశంకర్, సర్పంచ్ కేశవరెడ్డి, చెన్నారెడ్డి, నాయకులు అంగడి సోమశేఖర్‌రెడ్డి, షాన్‌షేట్, దాల్‌మిల్ సూరి, వాల్మీకి శంకర్, కొత్తదేవరపల్లి గోవిందరెడ్డి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్‌కు తీవ్రగాయాలు

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని పెయింటర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు..పట్టణానికి చెందిన పెయింటర్ ఫణీంద్ర శుక్రవారం రాత్రి ధర్మవరం బస్టాండ్‌లో బస్సు దిగి బయటకు నడుచుకుంటూ వస్తుండగా ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొంది.

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందాం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మక్బూల్‌అహ్మద్



కదిరిలో ప్రచారం నిర్వహిస్తున్న మక్బూల్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా

- ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్

ఎన్పీకుంట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ ప్రజలను కోరారు. శనివారం జౌకల, మరికొమ్మదిన్నె, నల్లగుట్లపల్లి, ఎర్రవంకలవాండ్లపల్లి, హరిజనవాడలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత బాలక్రిష్ణనాయుడుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి, గజమాలలతో నాయకులను సత్కరించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. సమన్వయకర్త మక్బూల్‌అహ్మద్ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని అడిగి తెలుసుకుంటూ ప్రచారం సాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. పేదలకు మంచి చేస్తే ఎంతగా ఆదరిస్తారనడానికి ఉదాహరణే ఓటర్లు తమ మీద చూపించే ప్రేమ, ఆప్యాయతలే నిదర్శనమన్నారు. తాము ఓటు అభ్యర్థించకముందే వారే 'జగనన్న ఫ్యాన్' గుర్తుకే మా ఓటు అనడం సంతోషాన్నిస్తోందన్నారు. సర్పంచ్ రంగాని భారతమ్మ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, వాటర్‌షెడ్ చైర్మన్ ఓబుళరెడ్డి, ఉప సర్పంచులు భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, సోమిరెడ్డి, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, అస్లం, స్కూల్ కమిటీ చైర్మన్లు భాస్కర్, సుహేల్‌ఖాన్, మండల మాజీ కన్వీనర్ బాబాఫకృద్దీన్, మాజీ ఎంపీపీ సామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, స్థానిక నాయకులు తిరుమల నాయుడు, రంగారెడ్డి, మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ రాజు, ఈశ్వర్‌నాయక్, గోవిందునాయక్, ఆంజి, గంగిరెడ్డి, శేఖర్‌నాయుడు, ఆంజన్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, అనిల్‌నాయుడు, బుల్లెట్‌బాబా, షరీఫ్, ఇమామ్‌సాబ్, ఆటోకిష్టా, రామచంద్ర, రామాంజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఎర్రవంకలవాండ్లపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు పిడుగు చెన్నకేశవ, పిడుగు చిన్నచెన్నయ్య, పిడుగు కృష్ణ శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరిఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్ వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రానికి చెందిన బాబ్జాన్ సతీమణి ఇమాంబి(58) నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా రూ.20 వేలను అందించారు. పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ ఓబుళరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు షామీర్‌బాషా, మాజీ మండల కన్వీనర్ బాబాఫకృద్దీన్ ఉన్నారు.

టీడీపీ ఓటేస్తే కోరి కరువు తెచ్చుకున్నట్లే

కదిరి టౌన్: 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రైతాంగంతో సహా ఏ వర్గాలు ప్రశాంత జీవనం గడిపిన క్షణాలు కనపడవని, టీడీపీకి ఓటేసే కోరి కరువు తెచ్చుకున్నట్లేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని 15 వార్డు నిజాంవలీ కాలనీలో కౌన్సిలర్ ఇలాహీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్‌గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. సీఎం జగనన్న అధికారం చేపట్టినప్పటి నుంచి సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవిస్తున్నారన్నారు. రైతాంగం సైతం పాడిపంటలతో సుభిక్షంగా ఉన్నారన్నారు. టీడీపీ తప్పుడు హామీలను నమ్మి మోసపోవద్దని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మొదటి ఓటు వేయబోతున్న యువకులు తమ మొదటి ఓటు జగనన్నకే అంటు ప్లకార్డులు ప్రదర్శించారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీషా సాధిక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జిలాన్‌బాషా, జిల్లా అధికార ప్రతినిధి వేమల ఫయాజ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు పిచ్చిలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామ పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

గాండ్లపెంట: కురుమామిడి, మలమీదపల్లి పంచాయతీలకు చెందిన సుమారు 30 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రామానాయక్‌కు అందించారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తివంచలేకుండా పని చేస్తామన్నారు.

వాహనాల తనిఖీ

ధర్మవరం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం రాత్రి టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఎవరైనా డబ్బు, మద్యం ఇతరత్రా ఓటర్లను ప్రభావితం చేసేలా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ సమక్షంలో 20వ వార్డుకు చెందిన సీనియర్ నేత టీడీపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ, గాండ్లపెంట మండలం మల్లమీదపల్లికి చెందిన సీనియర్‌నేత మహబూబ్ బాషా వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మక్బూల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా సాధిక్ బాషా, వక్ఫ్‌బోర్డు చైర్మన్ నూరుల్లా, వైఎస్సార్‌సీపీ నేత బాబ్జాన్, కౌన్సిలర్ ఖాశీం పాల్గొన్నారు.